జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 3 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4

# బీసీల రిజర్వేషన్లు, రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలపై మండిపడ్డ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

- ఖమ్మం జిల్లాలో నాలుగు సార్లు ముఖ్యమంత్రి పర్యటనకు ఖర్చయినంత డబ్బు కూడా ఖమ్మం జిల్లా అభివృద్ధి కి కేటాయించలేదు
- ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం
- బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి



**వైరా, డిసెంబర్ 2, ప్రజాజ్యోతి:** వైరా పర్యటనలో భాగంగా ఈరోజు వైరా మండలంలోని కే.జీ. సిరిపురం గ్రామంలో కామినేని శ్రీనివాస్ నివాసంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ మిగతా 2 లో...





# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**సింగరేణి మండలం బాజు మల్లాయి గూడెం, రేలకాయ పల్లి గ్రామాలలో భూ సేకరణ పరిహారం నిర్ధారణకు రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ,ప్రజాజ్యోతి :** స్థానిక సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం ఇవ్వడానికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ పరిహారం నిర్ధారణ కు సంబంధిత రైతులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, జిల్లా కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణం లో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంత రాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్కడి భూములు సారవంతం అవుతాయన్నారు. ఉన్నదాంట్లో మంచి రేటు ఇచ్చే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు.బాజుమల్లాయి గూడెం గ్రామంలో ఎకరానికి 2 లక్షల 70 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 40 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 10 లక్షల 80 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించగా, ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డీ క్రింద 64 వేల రూపాయలు కలిపి మొత్తం 11 లక్షల 44 వేలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపామని,అదేవిధంగా రేలకాయపల్లి గ్రామంలో ఎకరానికి 2 లక్షల 92 వేల రూపాయలు ఉందని, భూ సేకరణ చట్టం ప్రకారం రెండింతలు అనగా 5 లక్షల 85 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం పెంచి 11 లక్షల 70 వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయించగా, ఆర్బిట్రేషన్ లో 12 శాతం వడ్డి క్రింద 70 వేల 390 వేల రూపాయలు కలిపి మొత్తం 12 లక్షల 40 వేల 390 రూపాయలు ఎకరాకు చెల్లించనున్నట్లు తెలిపామని, దీనికి రైతులు మరింత పెంచాలని కోరారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సెపరేట్ గా పరిహారం అందిస్తామని అన్నారు.కలెక్టర్ గా తనకున్న అధికారాలు,ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు, భూ నిర్వాసిత రైతులందరూ అంగీకరించి, భూ సేకరణకు సహకరించాలని, ప్రభుత్వం నుండి పరిహారం త్వరితగతిన అందేలా చూస్తానని కలెక్టర్ అన్నారు.సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ తమ భూముల్లో సుబాబుల్ పంట వేశామని, పంట చేతికి వచ్చే సమయానికి,భూములను కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని అన్నారు. సుబాబుల్ పంట జీవితకాలాన్ని పరిగణలోకి తీసుకుని తదనుగుణంగా పరిహారం ఇవ్వాలన్నారు.భూమిలో ఉన్న పైప్ లైన్, చెట్లు,ఇతర పరికరాలు, డ్రిప్ సిస్టం వివరాలు సరిగ్గా నమోదు చేసి పరిహారం అందించాలని అన్నారు. అందరికి ఒకేసారి పరిహారం అందేలా చూడాల న్నారు.ఈ సమావేశంలో ఎస్.డి.సి.ఎం.రాజేశ్వరి, కలెక్టరేట్ భూ సేకరణ అధికారులు, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాల పట్ల అప్రమత్తం: పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆటోల ద్వారా మైక్ ల ద్వారా మాల్స్, రైల్వే స్టేషన్స్ బస్టాండ్, రద్దీ ప్రాంతాలలో సైబర్ నేరాలపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రధనంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని, వాట్సాప్. టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ.. మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి మోసపురిత ఆఫర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మోసగాళ్లు పెద్ద కంపెనీ ఐ పి ఓ వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు,ఆధార్, పాన్ లేదా యూపీఐ ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు. కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు.సోషల్ మీడియా, వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన ఐ పి ఓ ఆఫర్లను నమ్మవద్దని, ఎవరైనా ముందుగా "అడ్వాన్స్ పేమెంట్" లేదా రిజిస్ట్రేషన్ ఫీజు అడిగితే డబ్బు పంపవద్దని సూచించారు. తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా "రోజుకు వేలల్లో లాభం,100% రిటర్న్" అంటూ ప్రకటనలు చేస్తారు. మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారని,చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారని అన్నారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు. విత్ డ్రా చేయాలంటే ట్యాక్స్, సర్వీస్ చార్జ్ పేరుతో డబ్బు అడుగుతారు.చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారని అన్నారు.ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.

## బీసీల రిజర్వేషన్లు, రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలపై మండిపడ్డ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

(మొదటి పేజీ తరువాయి...)

స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా జరగాలని, అయితే అధికార కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల్లో విజయం కోసం అధికార పార్టీ ప్రతిపక్ష నాయకులపై ఒత్తిడి తీసుకురావడం, నామినేషన్లు విత్ డ్రా చేయాలని బెదిరించడం వంటివి గతంలో ఎన్నడూ జరగలేదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేని గ్రామాలలో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ మార్పించడం దౌర్భాగ్యమన్నారు. నేలకొండపల్లి మండలం, శంకరగిరి తండాలో గిరిజన రైతు వీరన్న ఆత్మహత్య చేసుకోవడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, దీనిని ప్రభుత్వ హత్యగా అభివర్ణించారు. రుణమాఫీ పూర్తిగా జరగకపోవడం, కౌలు రైతులకు ప్రభుత్వ భరోసా లేకపోవడం వంటి కారణాల వల్లే రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికి జిల్లా మంత్రులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పత్తికి కనీస మద్దతు ధర (MSP) లేక, మార్కెట్లపై ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడం రైతులు కష్టపడి పండించిన పత్తిని కారు చౌకగా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ నైజాన్ని, మోసాలను ప్రజలందరూ అర్థం చేసుకుని, బీసీలను, రైతులను, మహిళలను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని మీడియా సమావేశం ద్వారా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల రవి, వనమా విశ్వేశ్వరరావు, శెట్టిపల్లి శ్రీనివాస్, బొడ్డు రామకృష్ణ, మాదినేని ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, బొడ్డు నాగ ప్రతాప్, దమ్మలపాటి బసవయ్య, నారపోగు కృష్ణార్జునరావు, పరుచూరి రామారావు, బొడ్డు రంగా, అయినాల కనకరత్నం, నారపోగు అయోధ్య రామయ్య, పుచ్చకాయల బాబు, ఆదిబండ్ల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెర్వు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఐతగాని.నాగమణి



**పాలేరు ఆర్.సి డిసెంబర్ 02 ప్రజాజ్యోతి :** కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచెర్వు గ్రామపంచాయతీలో చివరి రోజు నామినేషన్ లో భాగంగా మంగళవారం జీళ్ళచెర్వు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ తరపున ఐయితగాని .నాగమణి రాంగోపాల్ తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో గ్రామ ప్రజల మద్దతుతో నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 16 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో 2026 సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. మార్చి 13తో ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియనున్న నేపథ్యంలో వెంటనే పదవ తరగతి పరీక్షలు చేపట్టేలా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారు. దీంతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు–2026ను మార్చి 16న ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పలు వెర్షన్ లలో పరీక్ష టైమ్‌టేబుల్ సిద్ధం చేస్తుండడం వల్ల అధికారిక తేదీలు ప్రకటించడంలో ఆలస్యం జరుగుతోంది. ఈ సంవత్సరం ప్రభుత్వం కొత్త విధానాన్ని పరిశీలిస్తోంది. ప్రతి పరీక్ష మధ్య ఒకటి లేదా రెండు రోజుల విరామం ఇవ్వడం, సీబీఎస్ఈ విధానంలా నిర్వహించడం వంటివాటిని పరిశీలిస్తోంది. ఇది గత సంవత్సరాలతో పోల్చితే పెద్ద మార్పే. ఎందు కంటే అప్పట్లో పలు పరీక్ష లు వరుసగా జరిగేవి. నిపుణుల సూచనలు, విద్యార్థుల స్ట్రెస్ విశ్లేషణ ఆధారంగా పరీక్షల మధ్య విరామం ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. దీంతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవ్వడానికి సహాయపడుతుందని ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ భావిస్తోంది... పరీక్ష షెడ్యూల్‌ను కొంచెం పొడిగించడం వల్ల విద్యార్థుల ఆందోళన తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రతి సబ్జెక్ట్ కు రివిజన్‌కు సమయం దొరికేలా చేస్తుందని చెబుతున్నారు. మరోవైపు, ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ప్రారంభం అవుతాయి. మార్చి 13న ఇంటర్ మెయిన్ సబ్జెక్టుల పరీక్షలు పూర్తవుతాయి. ఆ తర్వాత రెండు రోజుల విరామం ఇచ్చి మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభించాలని అధికారులు ప్రణాళికలు వేసుకున్నారు. అదే నెలలో ఉగాదితో పాటు శ్రీరామనవమి, రంజాన్, మహావీర్ జయంతి వంటి పండుగలు వస్తున్నాయి. దీంతో ఆ సమయాల్లో సెలవులు ఇస్తే విద్యార్థులు చదువుకునేందుకు వీలుంటుందన ఆ మేరకు పరీక్షల టైమ్ టేబుల్‌ను రూపొందించినట్లు తెలుస్తోంది.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవం



**మధిర ప్రజాజ్యోతి :** మధిర పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథం పై ఉంచి అయ్యప్ప స్వాములు భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. స్వామివారి ఆలయాన్ని నిర్మించి 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పల్లి వేట కార్యక్రమంలో కేరళ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన వాయిద్య బృందాలు, డీజే వాహనం కోలాట బృందాలు, మహిళలు, మాలదారులు స్వామివారి పాటలతో మధిర పురవీధులలో స్వామి వారి పల్లి వేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి గ్రామోత్సవం సందర్భంగా స్థానిక లడక్ బజార్ దేశభక్తి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం వద్ద నుండి రైల్వే గేట్ వరకు మామిడి తోరణాలు కొబ్బరి ఆకులు అరటి అరటి బోదేలు కాషాయ త్వరణాలతో అందంగా అలంకరించారు. గ్రామోత్సవం అనంతరం తిరిగి స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మండపంలో ఉంచి పల్లికురుప్ప( శయ్య ) కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారితో పాటు మాలదారులు, భక్తులు ఆలయ మండపంలో నిద్ర చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, పాసికంటి గాంధీ, భాస్కర్ స్వామి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ చేసిన మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా



**మధిర ప్రజాజ్యోతి :** మధిర పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా ధర్మపత్ని లావణ్య పుట్టినరోజు సందర్భంగా మధిర ఆర్కే పౌండేషన్ అనాధాశ్రమం మరియు మదర్ థెరిసా వికలాంగుల సేవాసదనము నందు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఎంతో డబ్బు ఖర్చుపెట్టి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకుంటున్న ఈ రోజుల్లో ఆ డబ్బుతో బీదవారికి, అనాధలకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాన్ని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా లావణ్య కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మాటూరు పేట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిలువేరు పూర్ణమ్మ కు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు




**మధిర, ప్రజాజ్యోతి :** మాటూరుపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి చిలువేరు పూర్ణమ్మ కి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం తెలిపారు. మంగళవారం సాయంత్రం మాటూరు పేట టిడిపి, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా డాక్టర్ రామనాథం గారు కలవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి పార్టీ శ్రేణులకు టిడిపి పార్టీ మద్దతును సంపూర్ణంగా ఇస్తున్నట్లు ప్రకటన చేశారు ప్రకటన చేశారు. డాక్టర్ రామనాథం గారిని కలిసిన వారిలో మాదాల రామారావు, మాదాల రాంబాబు, నెల్లూరి రవి, చిలువేరు బుచ్చిరామయ్య, మాదాల శ్రీనివాసరావు, మాదాల నరసింహారావు ఉన్నారు.

# నేను సైతం ప్రజాసేవకు సిద్ధం కాకర్ల రేవతి

- ఎమ్మెల్యే,దాసరి కుటుంబం, గ్రామ ప్రజలు ఆశీర్వదించండి
- గంగారం సర్పంచ్ బరిలో కాకర్ల రేవతి
- ప్రజా సేవే పరమావధిగా ప్రజలకు సేవలు అందిస్తాను



**సత్తుపల్లి డిసెంబర్02(ప్రజా జ్యోతి)** తెలంగాణరాష్ట్రప్రభుత్వం ప్రకటించిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో, ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన గంగారం, గ్రామపంచాయతీకి చెందిన కాకర్ల రేవతి అధిష్టానం, స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, గంగారం అభివృద్ధి ప్రదాత అయిన, మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గంగారం గ్రామ ప్రజల ఆశీస్సులతో బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్టం నాకు కల్పించినందుకు, గ్రామ పెద్దలు నాపై నమ్మకంతో,నన్ను బలపరిచినందుకు, ఎంతో ఆనందంగా ఉందని, పెద్దల దీవెనల,ప్రజల కోసం ప్రజాసేవ చేసేందుకు నిత్యం ప్రజలతో ఉంటూ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని, మీ అందరి ఆశీస్సులు కావాలని అన్నారు. మీ అందరూ ఆశీస్సులు తో నన్ను ఏర్పాటు చేసుకున్నందుకు చాలా గర్వంగా ఉందని, గంగారం గ్రామ పంచాయితీ బాధ్యత నాపై పెట్టినందుకు,మీ నమ్మకాన్ని కచ్చితంగా అభివృద్ధి దిశగా కొనసాగిస్తానని, మీరు చెప్పినట్లుగా, మీ అడుగుజాడల్లో నడుచుకుంటూ, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా, సమస్యలేని గంగారం గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. గంగారం గ్రామ ప్రజలంతా ఒక తాటిపై ఉండి నా సేవ ద్వారా గంగారం గ్రామపంచాయతీ రుణం తీర్చుకుంటానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్య అయినా తీర్చిదిద్దుతానని, పెద్దలు సలహాలతో ముందుకు నడుస్తూ అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు.

## డిజిటల్ అరెస్ట్ బెదిరింపులకు నమ్మొద్దు

- ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రంలో 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు,ఓటీపీ లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు.అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు.డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఇటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు.ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశార.కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిఐ నరేష్ కుమార్ సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్స్ రే మెషిన్ కొనుగోలుకు ఆఫ్ లైన్ టెండర్ల ఆహ్వానం

- జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా.రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**ఎక్స్ రే మెషిన్ కొనుగోలుకు జిల్లా కలెక్టర్ ఆఫ్ లైన్ టెండర్లకు ఆమోదం తెలిపారని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.డి.రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధీకృత విక్రేతలు షార్ట్ టెండర్ ను సీల్డ్ కవర్ లో కలెక్టరేట్, వివి పాలెం,ఖమ్మం నందు గల మొదటి అంతస్తు,ఎఫ్1,రూం నెంబర్ 1 లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 3వ తేదీ నుండి 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించాలని, తక్కువ ధర సూచించిన ఏజెన్సీకి ఈ నెల 10వ తేదీ మ. 2.00 గంటలకు టెండర్ ఫైనల్ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి అన్నారు. షార్ట్ టెండర్లో పాల్గొనే వారు ఇఎండి యాభై వేల రూపాయలు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, ఖమ్మం పేరున డిడి ద్వారా చెల్లించాలని అన్నారు. ఎక్స్ రే మిషన్ పూర్తి సాంకేతిక స్పెసిఫికేషన్ కొరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి,ఖమ్మం కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీలో నిరవధిక సమ్మె నోటీస్ ఇచ్చిన కార్మికులు




**కల్లూరు డిసెంబర్ 02 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం మున్సిపాలిటీ ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీ ఏర్పడిన నుండి మున్సిపాలిటీలో గడిచిన ఆరు నెలలు గా కార్మికుల జీతాలు బకాయిల పెండింగ్ 79 లక్షలు రూపాయలు ఉండగా ఒక్కొక్కరికి 87000 వేల రూపాయలు రావాల్సి ఉన్నాయి అన్నారు. వేతనాలు రానందున కార్మికులు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని కుటుంబాల పోషణ భారంగా మారాయని గతంలో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే లకు, వినతి పత్రాలు ద్వారా తెలియపరచిన కూడా స్పందన లేకపోవడంతో మంగళవారం నిరవధిక సమ్మెకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు సుమారుగా 100 మంది కార్మికులు గత ఆరు నెలలుగా కుటుంబం గడవక అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నారని 18వ తేదీ నుండి విధులు పూర్తిగా బహిష్కరిస్తూ సమ్మెకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. గత్యంతరం లేక నిరవధిక సమ్మెలోకి వెళ్ళటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామాల దయాకర్ రావు, జిల్లా నాయకులు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఊడల కృష్ణమూర్తి, కార్యదర్శి వజీర్మియా, ప్రకాష్, చింత పంటి శ్రీను, సుధాకర్, ప్రవీణ్ , నరసింహారావు, యశోద, సీతమ్మ, చింతపల్లి శీను, బాబు గౌడ్, మణిరాజు, చార్లెస్, చిన్న లతోపాటు తదితరులు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన అన్నకు ఆర్థిక చేయూతనిచ్చిన బాణాల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం 46 వ డివిజన్ లో నివాసముంటున్న సింగరాజు ఉపేందర్ అనారోగ్య పరిస్థితికి చలించిపోయిన సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ అనిత దంపతులు రూ 5,000 ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యానికి గురైన విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని పరామర్శించి వద్దామని వెళ్లగా తన ఆరోగ్య పరిస్థితి ఏ మాత్రం బాగోలేని విషయాన్ని గుర్తించి,మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో యువ నాయకుడు తుమ్మల యుగంధర్ పర్యవేక్షణలో హైదరాబాద్, ఖమ్మం లలో ఉన్న ప్రసిద్ధ హాస్పిటల్ లలో చికిత్స చేయించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోగా ఇక జీవిత కాలం మందులతోనే గడపాల్సిన పరిస్థితి ఉందని వైద్యులు నిర్ధారించగా, నెల నెల మందులు కొనే స్థోమత కూడా లేని విషయాన్ని గమనించి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. యాదృచ్చికంగా సోమవారం మా బాబు తరుణ్ పుట్టినరోజు కావడం ప్రతి పుట్టిన రోజున సేవా కార్యక్రమాలు చేయడం మాకు పరిపాటి అని కాకతాళీయంగా ఈ రోజు ఉపేందర్ అన్నకు సహాయం చేసినా ప్రతి నెలా మందులకు అయ్యే ఖర్చు ను సమకూర్చి,ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కురుమ సంఘం అధ్యక్షుడు దేవర వెంకన్న, మరాఠీ బీరేశ్,కిక్కిరేణి వెంకటేశ్వర్లు, మేకల అశోక్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోక పఠన పోటీలలో విజయకేతనం ఎగరవేసిన శ్రీనిధి విద్యార్థులు



**మధిర ప్రజా జ్యోతి** మధిర పట్టణంలోని సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో గీతా పరిషత్ ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన గీత శ్లోక పఠన పోటీలలో మధిర శ్రీనిధి స్కూల్ విద్యార్థులు అన్నీ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీనియర్స్ విభాగంలో ప్రథమ,ద్వితీయ స్థానం జూనియర్స్ విభాగంలో తృతీయ స్థానం సాధించడం జరిగింది.ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను ముదిగొండ విశ్వేశ్వర శాస్త్రి,గడ్డమునుగు శ్రీనివాసరావు, గీతా పరిషత్ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి బహుమతులను అందజేశారు.అనంతరం మంగళవారం పాఠశాల ప్రాంగణంలో జరిగిన అభినందన సభలో శ్రీనిధి విద్యా సంస్థల కరస్పాండెంట్ అంజన బాబు,డైరెక్టర్ చందు ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ డి.శ్రీనివాసరావు,తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు,ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలంలో కాంగ్రెస్ జోరు

- 20 బీఆర్ఎస్ కుటుంబాలు హస్తం గూటికి

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** గ్రామ పంచాయతీ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో పాలేరు నియోజకవర్గ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పది కుటుంబాలు బీఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నాయి. బోడా వెంకన్న ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. చేరిన వారిలో భూక్యా బాస్ నాయక్, భూక్యా మోతిలాల్, సీతల అనంతరాములు, సీతల వీరన్న, సీతల నాగరాజు, సీతల శంకర్, భూక్యా బాస్, తేజావత్ శివ, తేజావత్ సురేష్ తదితరులు ఉన్నారు. వీరికి ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.




## వృద్ధుడి అనుమానాస్పద మృతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక బోనకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఆరబీ బ్రిడ్జి కింద ఉన్న బల్లాపై సుమారు 70 ఏళ్ల గుర్తుతెలియని వృద్ధుడు మంగళవారం మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఈ వృద్ధుడిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే బోనకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నెంబర్ 8712659156 కి సమాచారం అందించగలరు.

# పల్లె పోరులో అంబేద్కర్ ఆశయం పలించేనా

- విద్యావంతులుకు దూరం అవుతున్న సర్పంచ్ పదవులు



**వేంసూర్ నవంబర్ 2 ప్రజా జ్యోతి న్యూస్** వేంసూరు మండలంలోని 26 పంచాయతీలో ఎన్నికల హడావుడి ప్రారంభమైంది రేపు మూడవ తారీకు నామినేషన్లు వేయడంతో అభ్యర్థులు నామినేషన్ వేయడానికి సిద్ధం గా ఉన్నారు ఈసారి ఎన్నికల్లో డిఫరెంట్ స్థాయిలో ఆశావాహులు చోటు వచ్చింది చాలామంది సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నారు కానీ నాయకులు తమకు ఇష్టమైన అభ్యర్థులు మాత్రమే అందలం ఎక్కించాలని ఆలోచన చేస్తున్నారు చాలా గ్రామపంచాయతీలు తమకు నచ్చిన వ్యక్తికి ఎలక్షన్ తర్వాత తమ మాటావినే అభ్యర్థుల్ని నాయకులు చూసుకొని వారు చేత నామినేషన్ వేయడానికి సిద్ధం గా ఉన్నారు ఊరు కోసం పాటుపడే వారి కంటే చదువుకున్న వారి కంటే మేధావులు కంటే కూడా తమ మాట విని వారికి ఎక్కువగా పెద్ద పీట వేస్తున్నారు మరికొన్ని పంచాయతీలో ఎవరు ఎక్కువగా డబ్బు ఖర్చు పెడితే వారిని నిలబెట్టడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి మొత్తానికి ఈసారి డబ్బు మద్యం వేరులై పారుతుంది మంచివారికంటే మనకు నచ్చిన వారే సర్పంచులు అనే విధంగా చాలా గ్రామపంచాయతీలో జరుగుతుంది మొత్తానికి ఓటర్లు ఎవరు ఎన్నుకుంటారనేది చివరిగా మిగిలి ఉంది అంబేద్కర్ ఆశించిన ఫలితాలు గ్రామాల్లో వస్తాయని మంచివారిని ఎన్నుకుంటారని మంచివారికి ఓటు వేయటం ద్వారా గ్రామఅభివృద్ధి జరుగుతుంది అని ప్రజలు ఆశపడుతున్నారు గ్రామానికి ఉపయోగ పడే నాయకుడే సర్పంచ్ కావాలని చాలామంది భావిస్తున్నారు.

## ఆశ నాగమణి కీ ఉత్తమ సేవా అవార్డు



**మధిర ప్రజా జ్యోతి** మధిర మండలం పి హెచ్ సీ దెందుకురు పరిధి లొ మధిర -1 (మధిర లడక బజారు పల్లె దావఖన )పరిధి లొ యాదవా బజర్ బ్రాహ్మణ బజర్ అజద్ రోడ్డు ఎర్యా లొ ఫీల్డ్ వర్క్ చేసే ఆరోగ్య శాఖ కూ చెందిన అల్లిక నాగ మణి కీ ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబర్ -1 సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున ఖమ్మం యస్ ఆర్ &బిజీ ఎన్ ఆర్ కళా శాలజరిగిన ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం లొ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు చేతులు మీద గా ఉత్తమ ఆశ కార్యకర్త అవార్డు అందుకున్నారు . అల్లిక నాగమణి వైద్య సిబ్బంది తో కలిసి హెచ్ఐవి బాధితుల కుటుంబం లుకు మరియు జ్వరాలు బారిన పడిన పేషెంట్ లుకు సంపూర్ణ ము గా వైద్య సేవలు అందించిటం మరియు ఆరోగ్య శాఖ అన్ని కార్య క్రమం లు ప్రజల్లో అవగాహన కల్పించటం చురుకుగా పాల్గొన్న టం దీని ద్వారా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి గారు డిఎంహెచ్వో డాక్టర్ రామ రావు గారి ద్వారా గుర్తించి ప్రశంస పత్రం మరియుషీల్డ్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ జిల్లా ప్రోగ్రాం ఉద్యోగులు డి టి సి ఓ డాక్టర్ వరికూటి సుబ్బారావు, డి ఎల్ వో డాక్టర్ వేణు మాధవ్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది అదే విధంగా జిల్లా ఆరోగ్య శాఖ మస్ మీడియా విభాగం కవి అనవర్ పాషా, వడ్డా డి సుబ్రహ్మణ్యం ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఆశ నాగ మణి పీహెచ్సీ వైద్య లు డాక్టర్ పృథ్వి, డాక్టర్ శృతి, సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలపి నారు.

## గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



**తల్లాడ, డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మంగళవారం ఖమ్మంలో నిర్వహించారు. అధ్యక్షులుగా నునావత్ కిషన్, ఉపాధ్యక్షులుగా షేక్ నజీర్ పాషా, గౌరవాధ్యక్షులు అదాలత్ నరేందర్, గౌరవ సలహాదారు ఉపేందర్, జాయింట్ సెక్రెటరీ షేక్. జానీ, హనుమంతరావు భద్రం, అసోసియేషన్ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా యస్.బి.ఐ.టి. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా ధాత్రి జన్మదిన వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) అటానమస్. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి గారి జన్మదినాన్ని నేడు కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ డా ధాత్రి స్వయం పర్యవేక్షణలో నడిపించబడుతున్న కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగము సాధించిన విశేష విజయాలను ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం 400 పైగా ప్లేస్మెంట్స్, కార్పోరేట్ కంపెనీల స్కిల్ ట్రైనింగ్స్, పారిశ్రామిక ఇంటర్న్ షిప్స్ సి.ఆర్.టి. ప్రోగ్రామ్స్ లో తనదైన ముద్ర వేసారని తెలిపారు. ఇటీవల ఐ.బి.యమ్. వారు 2025-26 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో బెటర్ పెర్ఫార్మింగ్ ఇన్సిట్యూషన్ గా యస్.బి.ఐ.టి. కి అవార్డు ప్రధానం చేయటం, మరియు ఐ.సి.టి. వారిచే ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు పొందటం కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు.కళాశాలకు యు.జి.సి వారి ద్వారా వచ్చిన 10 సంవత్సరాల అటానమస్ హోదా అనుగుణంగా వ్యాల్యూ యాడెడ్ మరియు యాడ్ఆన్ కోర్సులను నిర్వహిస్తునట్లు దానిలో భాగంగా 55 మంది విద్యార్థులు ప్రముఖ సర్వీస్ నౌ సర్టిఫికేషన్స్ సాధించటం మా శ్రమకు నిదర్శనమని చెప్పారు.కళాశాల వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య డా ధాత్రికి శుభాకాంక్షలు తెలియచేస్తూ సంస్థ పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత మరియు సేవలను ప్రశంసించారు. కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధి కోసం డా ధాత్రి చేస్తున్న కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు కోడింగ్, సి.ఆర్.టి. ట్రైనింగ్ మరియు ఉద్యోగ నైపుణ్యాలను అందించటంలో అత్యుత్తమ నిపుణులైన ట్రైనర్స్ ను ఏర్పాటు చేసి కళాశాలకు ప్లేస్మెంట్స్ను అందించటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.కళాశాల సీనియర్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ గ్లోరి తమ పూర్వ విద్యార్థి అయిన ధాత్రిని అభినందిస్తూ మెడికల్ పీ.జి పూర్తి చేసి ప్లేస్మెంట్స్ నిర్వహణలో కళాశాలను ముందుకు తీసుకెళ్ళడం చూసి గర్వంగా ఉందన్నారు. తదనంతరం నిర్వహించిన కళాశాల పురోగతిని మరియు అభివృద్ధి కార్యక్రమాలను యస్.బి.ఐ.టి. సక్సెస్ మీట్ 2025 లో ప్రదర్శించారు. కళాశాల సిబ్బంది, శ్రేయోభిలాషులు, బంధుమిత్రుల మధ్య కేక్ కటింగ్, శుభాకాంక్షలు, అభినందనలతో ఈ వేడుకలు ఉల్లాసంగా ముగిసాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు,విభాగాధిపతులు డా అమిత్ బింధాజ్, డా చరణ్ సింగ్, డా సుప్రియ, డా స్ఫూర్తి, డా పద్మావతి,డా మురళీ మోహన్, డా ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత పాల్గొన్నారు.

## అంబటి సావిత్రమ్మ పార్థివ దేహానికి నివాళులు

- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం 32వ డివిజన్ కు చెందిన అంబటి నరసయ్య భార్య ఉమా అనారోగ్యంతో మృతి చెందారు . విషయం తెలుసుకున్న భూక్య సురేష్నాయక్ వారి స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారితో ఏదులాపురం మున్సిపల్ నాయకులు కేశిరెడ్డి , సురేష్ రెడ్డి, మేళ్లచెరువు సురేష్,భద్రాచారి పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వస్త్ర వ్యాపారి మృతి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** లారీ ఢీకొని వస్త్ర వ్యాపారి మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటి పరిధిలోని గుర్రాలపాడు వద్ద మంగళవారం చోటు చేసుకుంది.రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం పట్టణం,పంపింగ్ వెల్ రోడ్డుకు చెందిన కూరపాటి వెంకటేశ్వర్లు (66) ద్విచక్రవాహనంపై బట్టల వ్యాపారం చేస్తుంటాడు. ఖమ్మం నుండి వెంకటగిరి క్రాస్ రోడ్డు మీదుగా కోదాడ క్రాస్ రోడ్డు వైపు వెళుతుండగా గుర్రాలపాడు ప్రాంతంలోని గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనాన్ని లారీ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తల లారీ కింద పడటంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్ట నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవ విజయానికి కృషి చేయాలి

- పదవుల కంటే నాయకులే ముఖ్యం. గ్రామాల్లో సర్పంచుల గెలుపే నా ధ్యేయం
- మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లోనీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని పదవుల కంటే నాయకుల ముఖ్యం గ్రామాల్లో సర్పంచుల గెలుపే నా ధ్యేయమని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను గ్రామాల్లోని ప్రజలకు చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఐక్యతతో పనిచేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా కలుసుకొని, గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వివరించి ఓటు కోరాలని సూచించారు. గ్రామాల్లోని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ఎల్లప్పుడూ ప్ర జల పక్కనే ఉండాలని కార్యకర్తలను కోరారు.కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల విజయం ద్వారా గ్రామాల అభివృద్ధికి గట్టి పునాది పడుతుందని బండారు అన్నారు

## చింతనిప్ప సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**వైరా ప్రజాజ్యోతి డిసెంబర్ 2:** వైరా మండలంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చింతనిప్పు సుధాకర్ కు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కట్టా కృష్ణార్జున రావు, మద్దెల రవి, వనమా విశ్వేశ్వర రావు, ఏదునూరి శ్రీను, మాదినేని ప్రసాద్, ఆదూరి ప్రేమ్ కుమార్, మిట్టపల్లి సత్యం బాబు, నూకల ప్రసాద్, దొంతబోయిన వెంకటేశ్వర్లు, నందిగామ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.